# Guest Lecture on 'Bank Consumer Rights'

(In view of World Consumer Rights Day)

Organized by: Consumer Club

16th March, 2021

On the eve of World Consumer Rights Day-March 15, a Guest Lecture is organised by K.B.N. College Consumer Club on Bank Depositors' Rights. Punjab National Bank, Vijaywada-2 Branch Assistant Manager, Alumnus of Commerce and Management Department Mr. Nagoti Venkatesh is the chief guest for the programme.

In this programme, Bank Depositors' Rights, various problems faced by Bank Depositors their Legal Remedies and Bank Disputes Redressal Mechanism are discussed in detail. Added to them other issues of Bank Transactions, ATM Withdrawal Problems - Redressal Time (as decided by RBI), Deposit of Coins especially ₹10/- Coins in to Banks as it is Legal Tender, Insurance Linked Deposits and Problems faced while Claiming, Quoting of PAN while Depositing and Withdrawing Money, Problems faced while Swiping Cards, Credit Card Problems, Problems faced by Nominees of Deceased Depositors, Gold Loans – Problems, Mortgage Loans – Problems, Many other Problems faced by Bank Depositors and their Redressals are also explained in detail.

Final B.Com and BBA students are the participants of this programme. College Principal Sri E. Vara Prasad, Vice-Principal Dr K. Naveen Kumar, Academic & Planning Director Sri P.L. Ramesh, Junior College In-Charge Dr K. Siva Prakasa Rao, Administrative Co-ordinator Dr M.V. Srinivasa Rao, HoD Commerce & Management Dr GVSRNSA. Sastry, Staff of Commerce and Management and Club Co-ordinator Vijayababu Tekkem participated in the programme.



Mr. Nagoti Venkatesh, Punjab National Bank, Vijayawada Branch Assistant Manager, KBNC, Alumni addressing the gathering




Talk by Sri E. Vara Prasad, Principal



Staff & Students at the Programme

# NEWSPAPER CLIPPINGS

## బ్యాంకు లావాదేవీలపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న నాగోతి వెంకటేష్

వన్‌టౌన్, మార్చి 17 (ప్రభన్యూస్): బ్యాంక్ ఖాతాదారులు తమ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ శాఖ మేనేజర్ నాగోతి వెంకటేష్ అన్నారు. పాతబస్తీలోని కెబియన్ కళాశాల కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు బ్యాంక్ ఖాతాదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం నేపధ్యంలో ఇటీవల డిజిటల్ లావాదేవీలు విస్తృతమయ్యాయన్నారు. ఆ క్రమంలోనే అనేక మోసాలు బయట పడుతున్నాయన్నారు. ఖాతాదారులు తమ ఖాతాల లావాదేవీలు నిర్వహించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఖాతాదారుల నిర్లక్ష్యం, ఎమరపాటు, అవగాహన లోపాలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇ. వరప్రసాద్, క్లబ్ కన్వీనర్ టి. విజయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. నవీన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్. రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే. శివప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 18 March 2021 https://epaper.prabhanews.com/c/59168244

## బ్యాంక్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలి



నాగోతి వెంకటేష్

వన్‌టౌన్: బ్యాంక్ ఖాతాదారులు తమ లావాదేవీలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ శాఖ మేనేజర్ నాగోతి వెంకటేష్ అన్నారు. కేబీఎన్ కళాశాలలో విద్యార్థులకు బ్యాంక్ ఖాతాదారుల హక్కులపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. వెంకటేష్ మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఇటీవల డిజిటల్ లావాదేవీలు విస్తృతమయ్యాయన్నారు. ఖాతాదారుల నిర్లక్ష్యం, అవగాహన లోపాలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఖాతాదారులు తమ ఖాతాల లావాదేవీలు నిర్వహించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులందరూ వారి వారి హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. టీ.విజయబాబు, డాక్టర్ కే.నవీన్‌కుమార్, పీఎల్ రమేష్, కే.శివప్రకాష్ పాల్గొన్నారు.

సాక్షి అమరావతి Thu, 18 March 2021 https://epaper.sakshi.com/c/59168368

## బ్యాంక్ లావాదేవీలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - వన్‌టౌన్

బ్యాంక్ ఖాతాదారులు తమ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ శాఖ మేనేజర్ నాగోతి వెంకటేష్ అన్నారు. కే.బి.ఎన్. కళాశాల కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంక్ ఖాతాదారుల హక్కులపై అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఇటీవల డిజిటల్ లావాదేవీలు విస్తృతమయ్యాయన్నారు. ఆ క్రమంలో అనేక మోసాలు బయటపడుతున్నాయన్నారు. ఖాతాదారుల నిర్లక్ష్యం, ఏమరుపాటు, అవగాహనా లోపాలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఖాతాదారులు తమ ఖాతాల లావాదేవీలు నిర్వహించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేగాకుండా క్రెడిట్ కార్డు అంశాల్లోనూ చాలా ఇబ్బందులు వ్యక్తమవుతున్నాయన్నారు. వాటితో పాటుగా బంగారం తాకట్టు అంశాల్లో చోటు చేసుకునే ఇబ్బందులపై విద్యార్థులకు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఇ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో దాదాపు ప్రతి వ్యక్తికీ బ్యాంకులో ఖాతా ఉంటున్న ఈ రోజులలో బ్యాంకు ఖాతాదారులందరూ వారి వారి హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ కన్వీనర్ టి. విజయబాబు నిర్వహించగా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నవీన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.ఎల్. రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. శివప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు, అంతర్ చిత్రంలో మాట్లాడుతున్న వెంకటేష్

ప్రజాశక్తి విజయవాడ Thu, 18 March 2021 epaper.prajasakti.com/c/59168162